# సుశీల

**గుడిపాటి వెంకటచలం**

నారాయణప్పగారిది కొత్త పద్ధతుల ఇల్లు. బ్రాహ్మలే. అయినా ఇల్లు పైనించి చూడడానికి యూరేపియనుల ఇల్లు లాగుంటుంది. వరండాకి ముందు తడికలూ, తోటల్లో మొక్కలూ, గోడలకి సీనరీల పటాలూ, పట్టు సోఫాలూ, పేము కుర్చీలూ, గాజుగిన్నెల్లో పువ్వులూ అన్నీ చాలా అందంగా వుంటాయి. మనుషులూ అట్లానే వుంటారు. ఆయన బూట్సులూ, షర్టులూ, బొత్తాములూ, కోట్లూ, క్రాపింగు జుట్టూ అన్నీ నీటుగా వుంటాయి. ఆయన భార్య అట్లానే సన్నగా, పొడుగ్గా, చాలా నాజూగ్గా వుంటుంది. ఆ జుట్టు దువ్వుకోవడం, బొట్టు పెట్టుకోవడం, చీర కట్టుకోవడం, నడవడం, నవ్వడం, మాట్లాడడం అన్నీ నాజూకుగా, అందంగా వుంటాయి. తెల్లవారి లేవగానే చూసినా సరే అట్లానే వుంటుంది. ఒక్క వెంట్రిక తలనించి రేగి వుండదు. తల్లో వొక్క పువ్వు నలిగి వుండదు. ఆమె జాకెట్టూ, చీరా, బెల్టూ చేతికి సన్నని గాజులూ, మెళ్ళో సన్నని గడియారం గొలుసూ, కాళ్ళకి మొహమలు స్లిప్పరూ అన్నీ సృష్టిలోనే ఆమెకోసం ఏర్పడ్డట్టుంటాయి. ఆమె పేరు సుశీల. వాళ్ళ వంటవాడూ అంతే, అంత శుభ్రంగా గవర్నరుగారి బొట్లరుకూడా వుండడు. ఆయన కుక్కలూ అంతే. తక్కిన కుక్కలవలె అల్లరి చెయ్యవు. అనవసరంగా మొరగవు. బయటికి వెళ్ళవు. వాటి ముక్కు దగ్గర బిస్కట్లు తింటున్నా అడగవు. కాళ్ళు మీద పెట్టవు. నాకమంటేగాని చెయ్యికాని, మూతికాని నాకవు. ఆయనకి పిల్లలు లేరు గాని, వున్నా వాళ్ళు అల్లరి చెయ్యరు. యెత్తుకోమనరు. ప్రాణం విసిగేటట్టు ప్రశ్నలు వెయ్యరు. తేలు కుట్టినా బిగ్గిరిగా యాడవరు.

నారాయణప్పగారికి ఆస్తి చాలా వుంది. ఆర్జించుకునేందుకు ఆయన చాకిరీ చెయ్యనక్కర్లేదు. కాని యెప్పుడు గూడ సోమరిగా వుండడు. ఛైర్మనూ, ప్రెసిడెంటూ, సెక్రటరీ ఆనరరీ మెంబరూ మొదలయిన పనులు ఆయనకి ఒక డజన్ వున్నాయి. తీరుబడే వుండదు. సాయంత్రం తప్ప. సాయంత్రం వూళ్ళో పెద్ద ఉద్యోగస్తులందరూ ఆయన ఇంటికి చేరుకుంటారు. ఈయన ఇల్లు ఒక క్లబ్బు. వొచ్చేవాళ్ళు లేక ఆ వూరి క్లబ్బు మూసేశారు. ఏ వుద్యోగస్తుడు ఆ వూరు కొత్తగా వొచ్చినా నారాయణప్ప గారి స్నేహం కోరి, వెతికి చేసుకోంది ఒక్క గంట నిలవడు. వాళ్ళందరూ ఆయన ఇంటికొస్తారు, టెన్నిసు ఆడతారు, టీ తాగుతారు, చీట్లాడుతారు. రాత్రి పదింటికి వెడతారు. సుశీల గూడా వాళ్ళందరితో కలిసి ఇంట్లో తిరుగుతుంది. వాళ్ళకి షేకాండిస్తుంది, టీ ఇస్తుంది. న్యూస్ పేపరు సంగతులు చర్చిస్తుంది. వాళ్ళతో కూచుని వుంటుంది వాళ్ళు వెళ్ళిందాకా.

ఆ కాలంలో న్యూస్ పేపర్లు చాలా హడావిడి చేస్తో వుండేవి. సత్యాగ్రహం, రౌలెట్ ఆక్టు. ఇవన్నీ అయిపోయి, పంజాబు వధల కాలం వొస్తోంది. దేశమంతా అల్లకల్లోలమయ్యేట్టు కనపడుతోంది. ఇదంతా సుశీలకి చాలా సరదా. వీళ్ళందరూ ఏమంటారో తెలుసుకోవడం ఆమెకు చాలా ఇష్టం. నారాయణప్పగారు ఈ గవర్నమెంటు ఉద్యోగస్తులనే గాక వూళ్ళో అందరిని యెరుగును. వీళ్ళ వుద్దేశాలే గాక లోకమంతటి వుద్దేశాల సంగతి తెలుసు అతనికి. అందుకనే అతనికీ, వుద్యోగస్తులకీ చాలా పెద్ద వాదనలు జరిగేవి. కాని సుశీల వూహలు చాలామట్టుకి గవర్నమెంటు వుద్యోగస్తుల వల్ల ఏర్పడ్డవే ! ఆమె స్త్రీ గనక వూళ్ళో తిరగదు. విశాలమైన దృష్టి లేదు.

నారాయణప్పగారికీ, సుశీలకీ మతం, కులం పట్టింపులు లేవు. మీరెవరంటే బ్రాహ్మలమంటారు గాని, ఆ బ్రాహ్మణీకం యెక్కడుందో గుర్తుపట్టడం చాలా కష్టం. వాళ్ళ యింట్లో బ్రాహ్మలీన్నీ, తురకల్నీ, క్రిష్టియన్లనీ, ఒక మోస్తరుగానే చూస్తారు. కష్టమయిన వాళ్ళు రావడం మానెయ్యవచ్చు. వాళ్ళకి లక్ష్యంలేదు. ఇట్లా వున్నా వూళ్ళో యెవరూ వాళ్ళని హీనంగా చూడరు. వాళ్ళని భోజనానికి పిలుస్తారు. వాళ్లింటికి వెడతారు. ఆయన పిలిస్తే

చాలు, ప్రతివారికీ గొప్పే! నారాయణప్పగారికున్న పలుకుబడీ, మర్యాదా యెవరికీ లేదు కాని వీపు వెనకాల గుసగుసలు యెవరికి తప్పుతాయి-యెంత గొప్పవాళ్లయినా, మంచివాళ్లయినా?

సుశీలకీ నారాయణప్పగారికీ చాలా ప్రేమ వొకరిమీద వొకరికి. యెన్నడూ వొకరితో వొకరు పోట్లాడి యెరగరు. వొకరు చెపితే, అది రెండోవారు ఆజ్ఞగా నెరవేరుస్తారు. నారాయణప్పగారు భార్య ఆత్మనిచంపి, తనవశం చేసుకుని, తనకు నీడనిచేసుకొని, తన ప్రవాహలే ఆమె తల్లోపెట్టి, ఆమె నోట రప్పించి, మేమిద్దరం ఒకటయిపోయినామనే రకం మనిషికాడు. ఆమె వూహాలకీ పనులకీ పూర్తి స్వాతంత్రమున్నది. యెన్నడూ వొకరిమీద వొకరికి అనుమానము లేదు. అనుమాన పడడమనే తలపే వాళ్లకి సిగ్గువేస్తుంది. యిందరు మొగాళ్లు వస్తూవుంటారు, పోతూవుంటారు. నారాయణప్పగారు అనేకసార్లింటో వుండరు. అయినా అనుమానమన్నమాట లేదు.

కొత్తగా అప్పుడు ఒక తురకపోలీసు సూపరింటెండెంటు వొచ్చాడు. ఆయన పేరు సులేమాన్. చిన్నవాడు. అందమయిన వాడు. అతనికి కొత్తగా పనికావడం యిక్కడికే. ఆయనయూనిఫారం, కత్తీ, పోలీసు వుద్యోగస్తుల శాల్యూట్లూ చూసుకుని, ఆయనకి చాలా వినోదంగా, కొంచెం గర్వంగావుండేది. ఆయనకి పెళ్లికాలేదు; మొత్తానికి ఆయనతో ఆడవారెవరూ లేరు. ఆయన యిల్లింకా వెదుక్కోవొచ్చాడు. ఆయనపేరు నల్లత్రప్పు, ఆయన జాతి యేమిటో, మతమేమిటో నిర్ణయించడం కష్టం. సరే వొచ్చిన రోజునే అతను నారాయణప్పగారి యింటికి వొచ్చాడు. ఆయన యింట్లో భార్యా, కుక్కలూ, ఆయనకి పుత్రులు లేకపోవడం, అనాయింత్రపుటీ, కబుర్లూ, అన్నీ సులేమానుకి చాలా సంతోషం, ఆశ్చర్యం కలగచేశాయి. యిండియాలోకూడా యిట్లాంటివాళ్లుంటారనుకో

లేదు. అతను మొదటిరోజు నించీకూడా ఆయనకీ సుశీలకీ చాలా స్నేహముంది. వాళ్ళిద్దర్లో మరీ ఎక్కువయింది. అది అక్కడకొచ్చేవాళ్ళందరికీ కనపడుతునే వుంది.

పదిసంవత్సరాలు నారాణప్పగారితో కాపరం చేసింతరవాత సుశీలకి యిప్పటికి యింకొక పురుషుడిమీద ప్రేమకలిగింది. ఆమెకు యీ ప్రేమ యేమీ యిష్టంలేదు. నారాయణప్ప గారంటే ఆమెకి ఎక్కువైనగౌరవం. కాని ప్రేమ ఆమెశక్తిలో వుందా, చాలమంది పొరపాటు పడతారు అక్కడే ప్రేమించినందుకు తిడతారు. ప్రేమించడం, ప్రేమించకపోవడం మనుష్యుల శక్తిలోది కాదు దాన్నణుచుకోడంగాని వృద్ధిపొందించడంగాని మనుష్యుల స్వాధీనంలో కొంతవరకువుంటుంది సాధారణంగా! మొదటిసుశీల యీప్రేమతో చాలా పోట్లాడింది. ఒకటి రెండు రోజులు వుత్తస్నేహమనుకుని సమాధానపరుచుకొంది. తరవాత తెలుసుకొని, అతనికి మారంగా వుండడానికి ప్రయత్నించింది. కాని సులేమాను వెతికి ఆమెను తీసుకొచ్చేవాడు. తరవాత ఆమె ఆప్రేమని నిలుపుకోలేక ఘోరమైన యుద్ధం చేసింది. కాని ప్రేమ చాల మాధుర్యంగావుంది. ఆమెకి భర్తమీద భక్తిగాని, పాతివ్రత్యమేమీ లేదు. అదంతా మూఢత్వమని ఆమె నమ్మకం. భర్త లేకపోతే అసలు యీసందేహాలే ఆమెకు వుండేవి కావు యీ యుద్ధమే అవసరంలేదు. తనభర్తకియ్యవలసిన ప్రేమను యితనికిస్తున్నానని ఆమెకు చాలా బాధగావుండేది. నారాయణప్పగారితో చెప్పాలని నిశ్చయించుకొంది ఆయన్నిచూస్తే భయంలేదు. కాని ఆయనకి మనోవేదన కలుగుతుందని, తరవాత, ఆయన యెన్నిసార్లు, తనని సులేమాన్ స్నేహం మాన్పిస్తారని భయంవేసి వూరుకుంది. ప్రేమజయం పొందింది. భర్తమీద యిప్పటికీ ప్రేమవుంది. అయినా యీ కొత్తప్రేమ ఆమెను పూర్తిగా స్వాధీనం చేసుకుంది. కొందరు స్త్రీలు, వాళ్ళవరకి వెళ్ళిచే

స్తే, వారిని వెంటనే ప్రేమిస్తారు. ప్రేమించినట్లే వుంటారు. ప్రేమించామనే, వాళ్లూ అనుకుంటారు. వాళ్లలో యేమీ మోసం లేదు. చాలసమ్మకస్తులు. కాని యెప్పుడో వొకప్పుడు, యెవరో కొత్త వారిమీద నిలపరాని ప్రేమ కలుగుతుంది వారికి. వారి హృదయాలు యెవరికో సం చెయ్యబడ్డాయో, అటువంటివారిని కలుసుకుంటారు. అప్పుడు ఆ మహాగ్నిలో యీపూర్వపు ప్రేమా, నీతీ, విశ్వాసమూ, అన్నీ దగ్ధమవుతాయి. యెంతో ఆపలేరు. కొన్ని బయిటికి వొస్తాయి కొన్ని వొకరిద్దరికి తెలిసి ఆగుతాయి. కొన్ని బయిటికి రానేరావు యీహృదయాలు.

సులేమాను స్వభావము తాపత్రయంతో చెయ్యబడ్డది. తెలుసుకున్నాడా, అదికూడా ఏతీరాలి అందాకా నిద్రపోడు పోలీసు సూపరింటు కావాలని పదిహేనేళ్లకిందట చిన్న కుర్రవాడుగా వున్నప్పుడనుకున్నాడు. అయిందాకా వొక్కరోజు ఆపట్టును మరిచివుండలేదు. సుశీలను చూసిన మొదటిరోజే, ఆమెను ప్రేమించాననీ, తనదాన్ని చేసుకోవాలనీ అనుకున్నాడు. యింక అంతే; ఆమె ప్రేమను లోబరుచుకున్నదాకా, నిద్రపోలా, యెవర్నీ మెచ్చినా, తన కెంత నష్టమయినా ఆపడం వొదలడు యీ కాలంలో యీదేశంలో పుట్టడంగాని ...బాల్ వంటి దీక్షాపురుషుడు కావలసింది. ఆమె తనని ప్రేమిస్తోందా లేదా అని ప్రశ్నే లేదు. ఆమె తప్పించుకోడానికి ప్రయత్నాలూ, ఆమె భయమూ, పశ్చాత్తాపమూ, అన్నీ చూశాడు తనబలంతో ఆమెను అవన్నీ కూడా తోసేసి తనదగ్గిరికి వొచ్చేటట్టు చేశాడు. యింక యింము వెనకలు లేవు స్నేహితుణ్ణి మోసం చేస్తున్నాననే ఆలోచన లేట్టేంది. కాని దాన్ని పైకి రానియ్యడు. తెలుచుకొన్నది. చేసేతీరాలి. అతనికి యింకొకను చూస్తాడు. తనకి ప్రమాణం. అల్లరి, యిట్లాటి ఆలోచనలు లేనే లేవు. యెవరన్నా అడిగితే సంగతంతా చెప్పేస్తాడు కూడాను.

ఒకనాటి రాత్రి పంటికి వొచ్చినవాళ్ళందరూ తోట్లోంచి వెళ్ళిపోతున్నారు, చీట్లాట చాలించి. నారాయణప్పగారు ఆరాత్రి పన్నెండింటికిగాని రాలేనన్నాడు. పనిమీద వెళ్ళాడు. సులేమాను కదలలేదు. ఆఖరుమనిషి వెళ్ళిడంతోటే, సుశీలా, అతనూ, మధ్య అడ్డంతీసేస్తే కలుసుకునే రెండు ప్రవాహాల్లాగ కావిలించుకున్నారు. సన్నగా, తెల్లగావున్న సుశీల, రాతివిగ్రహంమల్లే నిలబడ్డ అతన్ని అల్లుకున్నట్లు కలిసిపోయింది. అతని షర్టుమీదా భుజంమీదా ముద్దుపెట్టుకుంది. ఇక ఎప్పటికీ వొదలకుండా అట్లా వృత్తకీయంవలె వుండిపోతుందేమో ననిపించింది. “పొద్దున్నించి మొహం చూస్తున్నాను. ఇంక వొదలను. ఎన్నటికీ వొదలను. ఇన్నాళ్ళూ, ఇన్ని సంవత్సరాలు, నాకు కనపడకుండా ఎక్కడున్నావు? నిన్నింక వొదలలను; యెట్లా వెళతావో చెప్పు.”

రాత్రి పంటిగంటయింది మంచంమీద సుశీల నిద్రపోతున్నట్లు పడుకునివుంది. సన్న నిద్రలో తెలుస్తుంది నారాయణప్పగారు పడుకోవానికి కోటూ అవీ తీసేస్తున్నారు.

“సుశీలా!”

జవాబులేదు. వచ్చి మంచమీదకూచుని సుశీలమీదికి వొంగి, మొహం తనకేసి ప్రేమతో తిప్పుకున్నాడు. పెదవులనిండా చిన్నచిన్న నవ్వులు ఎన్నడులేనిది జుట్టు చిరంగా చెంపలకతుక్కునివుంది. ఆయన చాల ఆశ్చర్యపడ్డారు.

“సుశీలా, సుశీలా, ఏమిటి? ఈ పిచ్చితనమేమిటి? ఏం కలకన్నావు?”

ఆ నువ్వుతాలూకుని తనవేపు, తొడలమీద పడుకోపెట్టుకున్నాడు. సుశీల కళ్ళువిప్పింది. మళ్ళీ నిద్ర కాచుకున్నాయి.

“ఏంలేదు ఏదో దిగులేసింది.”

# సుశీల

నారాయణప్పగారికి వారంరోజులనించి యేదో చెప్పలేని బాధగా వుంది. కారణం ఆలోచించినా తేలలేదు. యిప్పుడు సుశీలను చూడగానే, యీమెవిషయమయ్యే ఆబాధ అని తట్టింది.

"సుశీలా యేదోవుంది నాకగ్గిర్నించి దాస్తున్నావు.

"యేంలేదు"

"నేనునమ్మను. దాస్తావా, నాతో చెప్పకండా? చెప్పవూ? నేనే మీఅనననని నీకు తెలీదూ? చెప్పూ....నాసుశీలకదూ చెప్పవూ? ఛీ, యేడుస్తారా? చెప్పెయ్యి నేను చెప్పాలాగా తరవాత యేంచెయ్యాలో, అంతా అతనితో చెప్పేసి శాంతిపొందాలని సుశీల కెంతో అనిపించింది. కాని చెప్పేస్తే...తరువాత...తరవాత ......ఆరాత్రియేమీ చెప్పలేదు కానిసుశీల యేదోమనోవ్యధలో వుందని నారాయణప్ప గారికి తెలిసిపోయింది. దాన్నితనకెందుకు చెప్పదో ఆయనకర్థంకా లేదు. తనేదాన్ని యెట్లానన్నా తెలుసుకుని పోగొట్టాలని, నిశ్చయించుకున్నాడు కాని యేమీఅనుమానం మాత్రంమనసులోలేదు. ఆయనకి ఇంతేకాకుండా సులేమానంటేకూడా అయిష్టం మొదలుపెట్టింది. నిష్కారణంగా; అతను యేమన్నా అంటే తనుసహజంగానే దాన్ని కాదంటాడు. సుశీలా అతనూ వొకటేమాట— గవర్నమెంటు పక్షం. యితను ప్రజలపక్షం సులేమాన్నిచూస్తే వొకవిధమైన భయంకూడాపట్టుకుంది, ఆనిష్కారణమైన భయం సంగతితెలుచుకుని నారాయణప్పగారు తనలోతను నవ్వుకునేవారు.

ఒకరోజుపొద్దున్న సుశీల పోలీసులైన్లకి వెడతానంది. ఆవాళ గొప్పడ్రిల్లు జరుగుతుందని చూడ్డానికి సులేమాను రమ్మన్నాట్ట. సుశీల తనని యూనిఫారంలో చూడాలని అతనిఆశ నారాయణప్పగారు యెందుకులెద్దూ అందరిపుద్యోగస్తుల్లో నువ్వు ఆడదానివి వొక్కతెవ్వూ వెళ్లడం బాగుండదన్నాడు. "నేనువొస్తానని చెప్పాను. పాపం ఆయనయెదురు చూస్తోవుంటాడు "అంది, "యిప్పుడు నువ్వురాక

పోతే అతనక్కడ్లు ఆగుతుందా? పోనివ్వూ!" అన్నాడు. "అట్లాగా ను వెడతాను, ఉండి పోవడానికి నాకేం కారణం కనపట్టంలేదంది. యుద్ధానికి బేధాలు వేస్తున్నాయి.

సన్నని చీనాపట్టు, చీరెకట్టుకుని, తల్లో గులాబి పువ్వులు పెట్టుకుని, గుఱ్ఱంబండిలో వెళ్ళింది. యింకా సులేమాన్ బంగాళానించి బయలుదేరలేదు. కాఫీ తీసుకొంటున్నాడు. ముసిఫారం వేసుకొని పెద్దకుర్చీకిందకి వేళ్ళాడుకొంటో పెద్దచేతులూ, ఆబలిసినమెడా, గుండ్రనిదవడలూ, అతన్ని చూపింది. "యెంత బావున్నావు! యీడ్రెసులోనే యెదో అందంవుంది. నాకుతప్ప యింకెవరికీ కనపడదు,,

"నీకు కనపడాలనే నిన్ను రమ్మన్నాను."

"అందరూ సోల్జర్లు కావాలని వుంటుంది నాకు. ఆకత్తీ, ఆతుపాకీ, యెంతమందిని చంపెయ్యొచ్చు! యెవరూ అడ్డం చెప్పలేరు కదూ! పూర్వం యుద్ధాలు చేసే యోధులు జ్ఞాపకమొస్తున్నారు నిన్ను చూస్తే!

ధర్మం నిలబెట్ట మహారాజులౌతున్నావు. అన్యాయం, నీచత్వం, నీకస్తీకి నైపాకవలిసిందే!"

"యేమిటి యీవాళ కవివయినావు?"

"ప్రేమ మారుస్తుంది. సామాన్యమానవుల్ని దేవతలని చేస్తుంది."

"అవును. నేను యోధుణ్ణయితే, యోధుడికి జయమిచ్చే దేవతవి నువ్వు" అని నమస్కరించి ఆమె చెయ్యిని ముద్దుపెట్టుకున్నాడు.

"నాచెయ్యిని చెరుకుముక్కలాగు నలిపెయ్యగలవనుకుంటా! ఆడవడులలో! యెక్కడిది నీకింతబలం?"

"సారా మస్సుగా తాగితే బలం వస్తుందా!"

"నేనుకూడా మీఅంతలావుగా వుంటే బావుండేదాన్ని"

"వద్దు. నాకు నన్నని వాళ్ళని చూస్తే యిష్టం. నామెల్లో హారాల్లా గుండాలి వాళ్ళచేతులు నన్ను కావలించుకుంటే! నాబలా

న్నంతా, ఆబలహీనంతో, మృదుత్వంతో కట్టెయ్యాలి...నీకో?,,

“నాకేమిష్టమో తెలియదా యేం నీకు? యిట్లావుంటే,, అని అతని నవుముచ్చట్గా చేతులు పోనిచ్చింది.

“యీబలమంతా, అధికారమంతా, పొగరంతా నాదే కాదూ?,,

“నీదే యీబలమే కాదు. నీ చేతుల్లో వోడిపొయ్యే మాబలమో బలం! యే టుపాకుల దెబ్బలన్నా తప్పుకుంటాముగాని యీకళ్లనించి... యీపెదిమలనించి......యీమాధుర్యంనించి......,,

సుశీల ఆరోజు యింటికి మధ్యాహ్నం మూడింటికి వొచ్చింది. తరువాత త్వరలోనే నారాయణప్పగారికి అనుమానం తట్టడం మొదలుపెట్టింది. వాళ్ళ మొహాలే చెప్పాయి అతనికి. కాని అతను చూడతలుచుకోలా. ఆరితేరిన దొంగలూ, మోసగాళ్ళూ, తప్పు చేసి, దాచుకోగలరు. కాని నిర్మలస్వభావులు, దాచలేరు. అందులో సులేమాన్ దాచడానికి కూడా ప్రయత్నించడు. ఒకరిద్దరు స్నేహితులు, నారాయణప్పగారితో కొంచెంగా సూచించారు. కాని ఆయనకి నిశ్చయంలేదు. సాధారణమైన భర్తలవలె, దాక్కుని, దొంగవేషాలు వేసి, వాళ్ళిద్దరినీ కలిపి, యేంచేస్తారో చూసి, సాధించే రకంకాదు. ఆయన. మనసు బాధిస్తోంది. కాని, తనుమాత్రం నీచమైన పని చెయ్యలేడు. యింతలో దేశాన్నంతా వూగించేసే నాన్‌కోఆపరేషన్ వొచ్చింది. దేశానికంతా ఆదేశంపై ఆదేశం వొస్తోంది. అందరికన్నా ముందు నారాయణప్పగారి మనసులో ఆవిషయాలు కలవరం కలిగించాయి. యేదో తమపొట్టకొరకు పనితోపాటు పడేవాళ్లకన్న, తమ స్వంతపని లేనివాళ్ళని ప్రతి వుద్యమం ముందుగా కదుపుతుంది. యేమిదొరుకుతుందా కొంతఅడావిడి చెయ్యడానికని వాళ్ళు చూస్తూవుంటారు. యెదోవొక గోల లోకంలో జరుగుతూవుంటేనేగాని వాళ్ళు బతకలేరు. దేశమంతా వాళ్లపనులు వాళ్లుచూసుకునేవాళ్లే అయితే, యిన్ని కాన్ఫరెన్సులూ, కాంగ్రెసులూ నిలుపడతాయా?

వెంటనే తనసూళ్ళూ మల్లుపంచలూ మానేశి, ఖద్దరు కట్టడం మొదలుపెట్టాడు. యింటినిండా పంచమజాతి నౌకర్లను పెట్టాడు. గోడలకి గాంధీపటాలు తగిలించాడు. మునపటి అందమే, షోకే-కానియిప్పుడు యింకా. మీటింగుల్లో చూసినా అతనే! యెప్రొసెషన్సులో చూసినా అతనే ముందు. గవర్నమెంటు మగుటించి అతితీవ్రంగా మాట్లాడుతాడు. కొందరు గవర్నమెంటునవుకర్లు భయపడి ఆయనయింటికి రావడం మానేశారు. కాని సులేమాన్ మానలేదు.

ఒకరోజురాత్రి చీకట్లో నీళ్ళకుంటదగ్గర సుశీలా సులేమాన్ నుంచున్నారు. అమావాస్యచీకటి. నక్షత్రాలు చుట్టు కళ్ళలాగు మెరుస్తున్నాయి. తెల్లని పువ్వులుకూడా కనబడటంలేదు. వాళ్ళిద్దరూ రహస్యంగా మాట్లాడుకొంటున్నారు. “నేనింక యిక్కడకు రానకానికికూడా వీలుండకపోవచ్చును. నువ్వువచ్చి, నాతోవుండిపోవాలి. నానొకరిపోతే పోయిందిలే, కాని నిన్నువదలను. రావాలి సుశీలా! రావాలి; తప్పదు...

“ఎట్లారాను? ఎట్లారాను? ఆయన్ని ఎట్లావదలను? వీలులేదు,,

“ఎందుకు వీలులేదు? వచ్చెయ్యి నేనింక యిక్కడికిరాను. యిట్లా రావడం నాకు బాగుండలేదు ఆయన మొహంచూడ్డానికి సిగ్గేస్తుంది యీచీకట్లోనుంచి తప్పించుకొని బైటపడదాము”

“అయితే యీపూటనే మనమిద్దరము కలసివుంటాము? నాకుధైర్యం చాలుతుందో లేదో”

“ఛా! అధైర్యపడతావా? ఏవిషయంలోనన్నా పడొచ్చుగాని భయపడి ప్రేమజీవనాన్ని పోగొట్టుకొంటారా!”

“సరే ఆలోచిస్తా సంగతి నాల్గైదు రోజులు కానివ్వు. తొందరేముంది”

సులేమాన్ని వదలి బతకలేదు. సుశీలకా సంగతి బాగా తెలుసు. యీకొత్తప్రేమ వచ్చినతర్వాత ఆయింట్లోవుండడం అర్థహీనంగా

కనబడుతోంది. దేనికోసం తను అక్కడే వుండడం? కాని వెంటనే వెళ్ళడానికి ధైర్యం చాలడం లేదు. సులేమాన్ వెళ్ళిపోయిన తర్వాత కూడా ఆకుందువద్దున అట్లానే నుంచుని ఆలోచిస్తోంది. యింత సేపూ నారాయణప్పగారు. యింట్లో నేవున్నారు వీళ్ళిద్దరూ యిక్కడున్న సంగతి ఆయనకు తెలుసు. సులేమాన్ వెళ్ళిపోయిన బూట్సుచప్పుడు విన్న తరువాత చీకట్లో వెనకాలే వొచ్చి సుశీల భుజంమీద చేయి వేశాడు చూడకుండానే వెనక్కువంగి మెడమీద చేతులేయ్యడానికి వెతుకుతూ.

“మళ్ళీ యెందుకొచ్చావు.....అంది” మెడకనబడ లేదు నారాయణప్పగారు సులేమాన్ కంటె పొట్టి వెనక్కి తిరిగిచూసింది. నారాయణప్పగారు కావిలించుకొన్నారు.

“నాతో చెప్పవు? యిప్పుడన్నా చెప్పకూడదు? యెందుకట్లా లోపలలోపల కుళ్ళుతావు? నాతో చెప్పేస్తే ఆబాధ తప్పకుండ పోతుంది. యిన్నాళ్ళూ ఆనందంగా జీవించాము యిప్పుడు నిహృదయమిట్లా వేరుచేసుకొంటావా? నామీద నమ్మకం లేదూ? చెప్పు”

“ఏమీ ప్రశ్న నన్నడగకండి నేననుభవిస్తూంది చాలు. మిమ్మలనికూడా యెందుకు బాధపెట్టడం? తెలియవలసినప్పుడు తెలియనే తెలుస్తుంది.”

“అప్పుడు నీకు సహాయము చెయ్యగలనో లేదో ఆలస్యం చేసి పాడుచేసుకొంటున్నావు. ఏదో మహాభ్రమలో నీకఃఖచుకోడానికి బలములేని వ్యామోహములోపడి క్షోభపడుతున్నావు. నన్ను నీకు సహాయముచేయని! నాబలం కూడా నీకిస్తాను. నేనుకూడ నీతో కలిసి ఆలోచిస్తాను...........ఒక్క ఆత్మతో పెరిగామే ఏంచేశానని నామీద నీకు నమ్మకం లేకపోవడం? పోనీ ఆలోచించు ఎన్నాళ్ళయింది నువ్వు నాకు మనసిచ్చిమాట్లాడి? నామీద ప్రేమపోయిందా నేను ఏన్నం ద్రోహముచేశాను?”

"మీరు కాదు. మీరు కాదు. అంతా నేనే నష్టపోయాను, క్షమించండి. నేను పనికి రాను, తగను వెళ్ళండి మీకే తెలుస్తుంది అంటున్నాను గా చెప్పానే,,

నారాయణప్ప గారు కొంచెము సేపటికి ఊరుకున్నారు. యింక నిశ్చయం చేసుకొని అడిగాడు.

"నేను నమ్మలేను. యిప్పటికీ నాకు నమ్మకం లేదు. చాలా రోజులు అనుమానమే రాలేదు. నేను రానియ్యలేదు. కాని యిప్పుడు మనసా వాచా నేను ... నిజం చెప్పు తొందరగా నిన్ను అడిగేస్తున్నాను,,

తన చేతుల్లో మొహం పెట్టుకొని ఆగకుండా ఏడుస్తూ సుశీల చెప్పింది.

"నా దుఃఖం ఆపుకోలేను, విచారపడకండి. కాని యిల్లాంటి సంగతులు దాచడము మాత్రం నాకిష్టం లేదు. నేను పనిచేసే పవిత్రమైన ఉద్యోగమేమిటి? నా యింటిలో జరిగే సంగతులేమిటి! మొదటనుంచి జరిగినదంతా చెప్పేస్తాను. చెప్పక ఉండలేను,,

"నమ్మి ఇలా మంచిది. అందరున్నా నేను నిన్ను ... లు వేయడం అసహ్యిస్తానని అనుకోకు సుశీలా, నీమీద ప్రేమ నాకు తగ్గిపోలేదు. అంతా మరచిపోయి పూర్వము వలెనే వుంటాను చెప్పు,,

"ఏమని?"

"ఆయన తిరిగి వస్తే, యింటిలోనికి రానిస్తావా?"

"ఎవరో చెప్పలేను, [illegible]

[illegible]

"అదేమైనా గాని ... యింటికి తిరిగి రానివ్వడం నాకిష్టం లేదు,,

"సరే ఆయన్ని యింటికి రానివ్వను,,

అప్పటికి తృప్తితో ... మంచిదనుకొన్నారు నారాయణప్ప గారు. సుశీల సుబ్రహ్మణ్యంకు ... ఉత్తరం వ్రాసి, మా యింటికి రావద్దని, స్పష్టంగా తెలియజేసింది. సుబ్రహ్మణ్యం అన

కవుత్తరాలు వ్రాశాడు. సుశీలకూడా విచారముతో అతనికివుత్తరాలు వ్రాసింది. నారాయణప్పగారు చెంతైన మొగవాడు. వీళ్ళిద్దరికీ తనముందు ఉత్తరప్రత్యుత్తరాలు జరగడం, సుశీల ఆయనవుత్తరాలను ముద్దుపెట్టుకోవడం, భద్రంగా దంతపుపెట్టెలో దాచడం సహించలేకపోయినాడు. అదిగాక వాళ్ళిద్దరూ రహస్యంగా కలుసుకుంటున్నారేమో అని అనుమానంగావుంది. కాని వాళ్ళిద్దరినీ రహస్యంగా కనిపెట్టేపని నీచమనితోచింది. తనస్వేచ్ఛ నిట్లాఅడ్డపెట్టినందుకు సుశీల కోపమునుచూపిస్తోంది. నారాయణప్పగారు ఆమెవుత్తరాలు వ్రాయడము తనకిష్టము లేదనిచెప్పేశారు, సుశీల దానికొప్పుకోలేదు తగాదా అయింది. ఆకోపంతో సుశీల ప్రతిరోజూసాయంత్రం సులేమాన్ బంగళాకు వెళ్ళిరావడం మొదలుపెట్టింది. నారాయణప్పగారు గట్టిగావీలులేదనిపట్టుబట్టారు, యింక యీపద్ధతిసాగదని తెలుసుకొని మూడురోజుల్లో అతనితో వుండడానికివస్తున్నానని సులేమాన్‌తో చెప్పేసింది.

ఇవన్నీ జరుగుతుండగా యీలోపలనాన్ కోఆపరేషన్ చాలా యెక్కువయింది. విద్యార్థులుబళ్లు మానేస్తున్నారు. ప్లీడర్లు కోర్టులకు వెళ్ళటంలేదు. వార్తా పత్రికలు వుద్యమం దినదిన మూాబలమవుతున్న సంగతి చాటుతున్నాయి. ఎవరికిచేత అయినట్లువారు త్యాగముచేస్తున్నారు. ప్రతివారి హృదయాల్లోనూ దేశభక్తి అంకురిస్తోంది. ధనముయిచ్చేవారు సొమ్ములు యిచ్చేవారు, కాలమిచ్చేవారు. శక్తినిచ్చేవారు, సౌఖ్యాన్నిచ్చేవారు ఎవరిక చేతఅయిందివారు అర్పించుకొంటున్నారు. ఏమౌతుందా, ఏమౌతుందాయని ప్రతివారూఎదురుచూడ్డమే. 31-వ-డిశంబరులో ఏదోగొప్పమార్పు జరగబోతుందని ఆబాలగోపాలము నమ్మేశారు. అందులో ఆప్రాంతాలముఖ్యంగాయీఆడావిడిచాలా ఎక్కువగానుంది. భజనలు, కీర్తనలు, మీటింగులు, ప్రొసెషన్‌లు, సెక్చర్లు, సమ్మెకట్లు, హర్తాళ్లు ఎగిరిపోతున్నాయి. వీటికంతానాయకుడు నారాయణప్పగారు. యిప్పుడు ఆయనయింటినిండా నాన్‌కో

ఆపరేషన్ మనుష్యులు. ప్రొద్దుటినుంచి సాయంత్రముదాకా ఆమాటలే ఆపనులే కుర్చీలు, సోఫాలు మూలపారేశారు. చరకాలు మగ్గాలు పెట్టారు.

సుశీలకు యిదేమి అంతులేదు. ఆమె ఊహాలన్నీ సులేమాన్ ఊహాలు. పూర్వమైతే నారాయణప్పతో యీసంగతులన్నీ చర్చించేదే కాని యిప్పుడు ఆయనతో సరిగానన్నా మాట్లాడ్డము లేదు. యీపనులన్నీకూడా వట్టిభేషజమని నిరర్థకమని పనిలేనివాళ్ళూ, మూఢనమ్మకం కలవాళ్లూ మతాభిమానము కలవాళ్ళు ప్రోత్సహించిచేయిస్తున్నారని సులేమాన్ చెప్పాడు. సుశీలకుకూడా అట్లానేకనపడ్డది. నారాయణప్పగారిగొప్పతనము, భావౌన్నత్యము సుశీలకు తెలుసుకాని ఆయనకు ప్రజలయందు ఉండేఅనురక్తి ఆయనస్నేహితులయొక్క ప్రోత్సాహమూ, ఆయనను చెడగొట్టి యీయుద్యమంలో చేర్చాయియని ఆమె అభిప్రాయపడ్డది. కాని జరిగేసంగతులను చూస్తున్నకొద్దీ తనూ, సులేమానున్నూ తక్క తమస్నేహితులున్నూ, తప్పు అభిప్రాయపడ్డారేమోయని ఆమెకు సందేహము కలగడం మొదలుపెట్టింది. నిజమైన త్యాగమూ, సేవా, సంతోషముగా కష్టపడ్డానికి సిద్ధము కావడమూ, యివన్నీచూసి, ఆమె తీవ్రంగా ఆలోచించడానికి మొదలుపెట్టింది.

ఒకరోజు సాయంత్రము సులేమాన్ దగ్గరనుంచి వచ్చేటప్పటికి యిల్లంతాగల్లంతుగా వుంది. వచ్చేవాళ్ళూ, పొయ్యేవాళ్ళూ, గుంపులుగుంపులుగాకూడి నారాయణప్పగారితో మాట్లాడేవాళ్లున్నూ. అక్కడ ఎవ్వరినో ఏమిటని అడిగింది. అతను ఆశ్చర్యపోయినాడు.

,,మీకు తెలియనే లేదండీ? నారాయణప్పగారిని కోర్టువారు 20 వ తారీఖున సమను చేశారు,,

,,ఎందుకు?,,

„రాజద్రోహపుమాటలు మాట్లాడారని ప్రజలను దౌర్జన్యానికి పురికొల్పారనీ, రోడ్లవెంబడి ఖద్దరు అమ్మారనీ,,

„అయితే,,

„అయితే యింకేముంది? యీయన జామీనివ్వరుగదా? కఠిన శిక్ష వేస్తారు,,

సుశీల మేడమెట్లెక్కి తనగదిలోకి పరుగెత్తికెళ్ళింది. ఖైదు? నా రాయణప్పగారికి ఖైదు? తనతో చెప్పనేలేదు. ఎందుకు చెప్పాలి? ఆయన ఎవరు, తనెవరు? పాపము ఆయన యీగోలలు పడుతూవుంటే తను తన కేమక్కరలేనట్లు సౌఖ్యపడాలనిచూస్తోందికాదూ? ఆయన్ని మాత్రము ఎవరు సౌఖ్యపడొద్దన్నారు? యీఖైదులోకి వెళ్ళడమెందుకు? ఆమాటలన్నీ మాట్లాడమన్నదెవ్వరు? పైగా జామీనియ్యననడమెందుకు? ఏమిటర్థం యీపనులన్నీ? పోనీ, పూర్వమైతే? పని లేనివాళ్లకు ఏదోపని అనుకోవచ్చు యీవుద్యమం? కాని ఖైదులోకి పంపేటప్పుడుకూడా? అదేపిచ్చా? అట్లానేకూచుని చాలాసేపు ఆలోచించింది. ఆయనివన్ని యెందుకుచేస్తున్నారో తెలుసుకోవాలని నిశ్చయించుకొంది. ఆయన జీవితం, తన జీవితం యెంత వేరైనాయి? అతన్ని ఖైదులోపెట్ట పోతువుంటే తను పారిపోవాలని చూస్తోంది కాదూ?

మూడు రోజులు అదేపనిగా కూచుంది. యెంగుయిండియా చదవడము. చదివి తక్కినవాళ్ళతో మాట్లాడి దేశస్థితి యీ వుద్యమము అవసరమూ, అర్థమూ గ్రహించింది. తనభర్తను అన్యాయముగా సమను చేస్తున్నారనిఅనుకుంది. ఖద్దరుబట్టలుకొన్నది. తనకున్న బట్టలన్నీ పట్టుచీరెలతో సహా బైటరోడ్డుమీద తగలేసింది. ఖద్దరుబట్టలమ్మేవాళ్ళూ లెక్చర్లు యిచ్చేవాళ్ళూ స్త్రీలున్నారని తెలిసి, వాళ్లతోకలిసి పని మొదలుపెట్టింది. ఖద్దరుబట్టల మూటలుమోసుకొని వాళ్లందరితోకలసి సులేమాన్ బంగళాకెళ్లి, అతన్ని కొనమని అడి

గింది. నవ్వి, యెన్ని కొనవుంటూవన్నాడు. అన్ని కొనమంది. కొంటే కొంటు. నవ్వుతున్నాడన్నమాటేగాని సుశీల లో యీమాటన్నప్పుడు అతని మొహము వెలవెల పోతుంది. సుశీలకు జాలేసి, సాయంత్రము వస్తానని చెప్పి వెళ్ళిపోయింది.

సాయంత్రమెప్పటి మల్లేనే వెళ్ళింది. నాటకోత్సవం జేయడాన్ని గురించి యిద్దరికీ చర్చజరిగింది, కాని యీసారి సుశీల అతను చెప్పి దంతా వొప్పుకోలేదు. తనుచేసేపని చేస్తుంటానంది. నారాయణప్పగారి సంగతి యేదో తేలిందాకా సులేమాన్ దగ్గిరకు వెళ్ళి, పోవడానికి గానీ వొప్పి చూసిపోతూవుంటాననీ వప్పించింది.

సుశీల తనప్రయత్నములో ప్రవేశించడం నారాయణప్పగారికి చాలాసంతోషము కలిగించింది. యింకసులేమాన్‌తో సంబంధము మానుకొంటుందని అనుకొన్నాడు కాని సుశీలకు తనమీదప్రేమలేదని ఆ హృదయమంతా సులేమాన్‌కి యిచ్చేసిందని ఆయనకి నిశ్చయమయింది. 21-వ తారీఖునకోర్టువారు నారాయణప్పగారిని విచారించి వదిలేశారు. నారాయణప్పగారు స్పెషల్ కాన్ఫరెన్సుకి ఉత్తరంరాసియా, వెళ్ళారు.

నారాయణప్పగారిపని కొంతభాగము సుశీలమీదపడ్డది. అంతగాక కొందర్ని నాయకులను అరెస్టుచేశారు. ఆభారమంతాకూడా సుశీలే పూనుకుంది. పొద్దున్నలేచింది మొదలు సాయంత్రమువరకు యెడతెగని పని యిప్పుడామెకు. ప్రారంభంతా ఆమెమీద ఎంతో భక్తి. ఆమెకి సులేమాన్‌కీ యేదోసంబంధముందనే అనుమానము చాలమందికుందిగాని, ఆగోలల్లో ఆలోచించడానికి యెవరికీ తీరుబడిలేదు. సుశీలకు ప్రతిరోజూ సులేమాన్ దగ్గరకు వెళ్ళడానికి వీలయ్యేదికాదు. బండి ఆపి గేటుదాకి వెళ్ళిఅతన్ని చూసి రాలేదు యివాళ్ళికి వెళ్ళనియ్య. రేపువస్తా,, అనేది. ఒకవారమయిన తరువాతఒకసారి 4రోజులు అసలే వెళ్ళలేదు రోజురోజూ సులేమాన్‌కి ఆమెమీద వెర్రిప్రేమ యె

క్కువైపోతోంది. బైటికితిరిగి వ్యవహారాలు చక్కబెట్టుకొనేనాయకురాలిని చూసేకొద్ది అతనికి ఒకవిధమయిన పూజ్యభావమూ, భక్తీ ఏర్పడుతున్నాయి. యీవుత్సాహప్రవాహములోపడి నీతినీ. మర్యాదనీ బోధించేస్నేహితుల మాటలువిని, తనతో మాట్లాడ్డము మానేస్తుందేమోఅని భయముయెక్కువఅవుతోంది. అప్పటినుంచి అతనికి భరించరాని విరహావస్థ తటస్థమయింది. తనేఆమెయింటికి వెళ్ళడముమొదలుపెట్టాడు. ఆమెయింటిదగ్గర వుండేదికాదు. రాత్రి 10॥ గంటలదాక కూచ్చునేవాడు

అప్పుడామెవచ్చి బోజనముచేసి „నాసులేం. ఏమిచెయ్యను చెప్పు? నాకోసంకాచుకొని కూచున్నావా? రోజల్లా అలిసివున్నాను. యిప్పుడు నీతో కూర్చోడానికికూడా వోపిక లేదు. కళ్లుకూరుకొస్తున్నయి పొద్దున్నే అయిదింటికేలేవాలి. యీవాల్టికివిచాలవు?,,అని పంపించేది. సులేమాన్ ఆమెని తనదగ్గరకొచ్చి వుండమని ప్రాణముతీసేవాడు

„ యింకొకడిపెళ్ళాన్ని తెచ్చుకోవడమేతప్పు. అందులో నాన్ కోఆపరేషన్ దాన్ని తెచ్చుకొంటే యింకా యిబ్బందులు తటస్థిస్తాయి „అని నవ్వేది. అతనొప్పుకునేవాడుకాదు. ఆమె వస్తానన్నసంగతిని జ్ఞాపకముచేశేవాడు.

„మరి దేశమంతా యిట్లాగోలగోలగావుంటే, అందరూ త్యాగం చేస్తూవుంటే, అనేకమంది అన్నంలేక అల్లాడుతూవుంటే, అనేకమందిస్త్రీలభర్తలు జైల్లోకివెడుతూవుంటే, నేనువొచ్చి నీతోసౌఖ్యమనుభవించనా? వచ్చినా, నాకేమి మనస్థిమిత ముంటుందని! డిశంబరు 31 వ తారీఖు అయిపోసి మాకుస్వరాజ్యమూ వొస్తుంది. నీకీపనీ వూడుతుంది. మనయిద్దరికీ పనేవుండదప్పుడు. బ్రతికున్నన్నాళ్లూ వొకళ్లనొకళ్ళ చూసుకుంటూ యెదురుగా కూచ్చోవొచ్చు.

నారాయణప్ప వొచ్చాడు. సుశీల సులేమాన్‌కు కనపడ్డమే మానేసింది. పొరుగూళ్ళకు వెళ్లేది ఖద్దరమ్మడానికి. సులేమాన్ ఆవూళ్ళకు కూడా వెళ్లేవాడు. యెందరితోనో మగవాళ్లతో ఆడవాళ్ళతోనో వుంటే ఆమె ఆవేపువొచ్చేదాకా రోడ్డుమీద నిలుచుని తననిచూసి ఆమె చిరునవ్వు నవ్వితే ఎంతో గొప్పగా సంతోషించి మోటారు సైకిలెక్కి వెనక్కి వచ్చేసేవాడు. నాన్ కో ఆపరేషన్ పార్టీ ఎక్కడెక్కడ తిరుగుతున్నా సులేమాన్ హాజరు. సుశీల వూళ్ళోవున్నప్పుడు స్వరాజ్యాఫీసు గుమ్మంలో కావిలి. మొదట మొదట తమని కనిపెట్టటానికి వస్తున్నాడని అందరికి కోపం వుండేది.

'పోలీసువాడు'

'గవర్నమెంటు జాసూస'

'దేశద్రోహి'

'స్పై స్పై'

'ఇట్లా అనేవాళ్లు కొన్ని రోజులలో అతని సంగతి కనుక్కొని నవ్వుకొనేవాళ్ళు'

'సుశీల యెప్పుడో వొకప్పుడు తన్ను వొంటరిగా కలుసుకొనేది'

'సులేమాన్ నీకేమీ కిలాఫత్తుమీద అభిమానంలేదూ'

'ఎందుకు'

'నువ్వీ గవర్నమెంటు చాకిరీ యెందుకు మానవు?'

'ఆకిలాఫత్తు తగలపడనీ, నాకేంకావాలి? నాకు కావలసిందల్లా. నువ్వు. నువ్వేనామతం, నువ్వే నాకిలాఫత్, నువ్వే నాదేశం'

'నేను మానెయ్యమంటే మానేస్తావా యీ నౌకరీని'

'ఈ నిమిషం. కాయితం కలమూ తీసుకరా. అదంతా యెందుకు. నువ్వు యిక్కడికి వొస్తేచాలు. యింక పని ప్రస్తావనే వుండదు. నేనూ నీవెనక ఖద్దరు మూటలు మోసుకు తిరుగుతాను'

కాంగ్రెసునించి వొచ్చిన పదిహేను రోజుల్లో నారాయణప్పగారిని అరెస్టు చేశారు. వూరంతా చాలా గోలయింది. అంగళ్లు మూశారు. విచారణ అయింది. మూడువేలు జామీను యియ్యాలి, లేకపోతే మూడు నెలలు ఖైదు. మొదటినించి నారాయణప్పగారికి శ్వాసకోశాలు బలహీనమైనవి. ఈవుద్యమంలో యెడతెరపిలేకుండా పని చెయ్యడం తో ఆయన చాలా బలహీనమైనారు. డాక్టరు కైదులోకి వెళ్ళవద్దనీ, అపాయకరమనీ అన్నాడు. యేకారణంచాత తను మానినా, దేశంలో తనమీద నిందపడుతుందని తెలుసు ఆయనకి. యిన్నాళ్లూ అందరినీ పురిగొల్పి చివరికి తాను సమయం వచ్చేటప్పటికి తప్పుకున్నట్లొంటుంది. అందువల్ల జామీనియ్యకుండా మానడాని కాయనకి ధైర్యం చాలిం దికాదు. నారాయణప్పగారిని జైలుకు పంపారు. అందరూ ఆఛార్జి అన్యాయ మన్నారు. సుశీలకి అట్లానే తోచింది. అన్యాయంగా ఆయన్ను శిక్షించినందుకు గవర్నమెంటుమీద చాలా కోపమొచ్చింది. నారాయణప్పగారిమీద జాలికలిగింది. తనుకూడా ఆయన మాట్లాడిన మాటలే మీటింగులో మాట్లాడి తననుకూడా అరెస్టుచెయ్యమని అడిగింది.

దినదినమూ సుశీలకీ సులేమానుకీ ప్రేమ యెక్కువవుతోంది. సుశీ లకి పని యెక్కువయినకొద్దీ, ఆటంకాలు యెక్కువయినకొద్దీ, వాళ్లకి ఒకరినొకరు కలుసుకోవాలనే కోర్కెకూడా యెక్కువవుతోంది. సులే మాను సుశీలని తనతో వుండిపొమ్మని అడుగుతున్నాడు. ఇంతలో డిశంబరు 31వ తారీఖు వొచ్చింది. పోయింది.

‘స్వరాజ్యం పని యింక మానెయ్యమరి. ఈప్రచారం, ఈముతక బట్టలూ’ అన్నాడు సులేమాన్.

‘సులేమాన్! దేశంలోంచి వుద్యమం పోతేపోవొచ్చు కాని నాహృ దయంలోంచి పోదు. దీనితో నావూహాలు, నాబతుకు, నావాంఛలు, అన్నీ మారిపోయినాయి. ఇదివరకటి మనిషినికాను. ఈవుద్యమం

ఈత్యాగమూ అంతా వృథా కావొచ్చు. దేశంలో యేమీ వుపయోగం లేకపోవొచ్చు. కాని ఒక జీవితానికన్నా గొప్ప వుపకారం చేసింది. కొత్తఆదర్శాన్ని, ఆనందాన్నీ, ఆసక్తినీ యిచ్చింది, నిజంచెపుతున్నా. ఏమనుకోకేం. నీమీద యెన్నటికీపోని ప్రేమవుంది నాకు. నన్ను మింగేస్తున్న ప్రేమ, నాదేహాన్ని, ప్రాణాన్ని, నీవి చేసిన ప్రేమ అంతేకాని యిదివరకువలె నీహోదా, నీవుద్యోగం చూస్తే నాకేమి గౌరవంలేదు యిప్పుడు. నా అభిప్రాయ మదంతా తిండికోసము బానిసత్వమని. ఆయూనిఫారం చూస్తే నాకు పంజాబు వధలూ, నిరాయుధుల్ని కాల్చడం, జ్ఞాపకమొస్తాయి.....'

జైలులో నారాయణప్పగారికి జబ్బుగా వున్నట్లు తెలిసింది. సుశీలకి చాలా విచారంగావుంది. ఆనాడురాత్రే సుశీల తోటలో వొంటరిగా ఆలోచిస్తూ కూచుంది. తన భర్తకి జబ్బు, ముందేజబ్బు చేస్తుందని తెలిసికూడా ఆయన వెర్రిగా జైలుకి వెళ్ళిన సంగతీ, వుద్యమము యొక్క స్థితీ, తన ప్రేమా, అన్నీ తలపుకు వొస్తున్నాయి. ఇంటిముందు మోటారు సైకిలాగింది. సులేమాన్ లోపలికొచ్చాడు, కూచుని సుశీల మెడచుట్టూ చెయ్యి వేశాడు.

'దొరికావు చివరికి. యెవరూ లేరేం?

'తప్పించుకొచ్చేశాను.'

'నాకోసమే! మరి అక్కడికి రాలేదేం?'

'కాదు ఆలోచిస్తున్నా'

'యేమిటి?'

'అంతానూ యీ వినోదమంతా'

'నాకు వినోదంగాలేదు. చెప్పుమరి. మళ్ళీ నిన్ను విసికిస్తా, గావును? కాని నాకిదేతలపు, ఆహారం, నిద్రా, సుశీలా, యెన్నాళ్ళు చెప్పు ఇట్లా? యెన్నటికీ రాప్రా?

'సులేమాన్, ఒక మాట చెపుతా నీకు కోపం రాకూడదు. ఏమి దాస్తున్నాననుకోకు. నన్ను ప్రేమిస్తానంటున్నావా! నాహృదయాన్ని అర్థం చేసుకునేశక్తి యియ్యాలి నీకాప్రేమ. లేకపోతే వృథే! నీమీద చెప్పలేని ప్రేమ నాకని నీకిదివరకే చెప్పాను. రోజూ రోజూ అది యెక్కువవుతోంది. నాకిక్కడ ఒక్క నిమిషం కాలు నిలువడంలేదు అంతా నీదగ్గర వుండిపోవాలనే! నాకేం భయములేదు. నాకీలోకము క్కర్లేదు నువ్వుంటే నువ్వులేకుండా యింకనేను బతకడం వ్యర్థమని నాకు పూర్తిగా తెలుసు. కాని నారాయణప్పగారు జైలుకెళ్ళింది మొదలు నేను ఆవిధంగా నీతో సంతోషముగా వున్న నిమిషమల్లా నాకు సిగ్గేస్తోంది. అందులో విన్నావుకదూ ఆయనకి జబ్బుగాకూడా వుందిట! ఆయన ఈదేశంకోసం, నీకోసం, నాకోసం, జైలుకువెడితే ఆయన్ని వొదిలి, ఆయన లేకుండా చూసి నేను నీతో సౌఖ్యమనుభవించేనా! నిన్ను చూడకముందు నారాయణప్పగారికీ నాకూ యెట్లాంటి ప్రేమవుండేదో నీకు తెలుసునా? నీప్రేమవొచ్చి నాజీవితంలోకి దాన్నంతనీ ఒక్కసారి కూలతోసింది. నాకు దిగులనుకోకు. పోయిన ప్రేమకోసం నేను పశ్చాత్తాపపడటంలేదు. నీపాదాలదగ్గిర కూచోగలిగితే చాలు. ఆపెద్దచేతుల్లో ఊపిరాడకుండా బిగిసిపోయి చచ్చిపోవాలని వుంటుంది. కాని మనప్రేమ ఆయనపడ్డ బాధ నువ్వెప్పుడన్నా తలుచుకున్నావా? ఆయన హృదయ మెట్లాంటిదో నీకు తెలియదు. నిన్ను బతిమాలుకుంటూ,సులేమాన్! నారాయణప్పగారు వొచ్చిందాకా నన్ను ముట్టుకోవద్దు, ఆయన రాగానే ఆయనతో చెప్పి నీదగ్గిరికి అసలు యెప్పటికి వచ్చేస్తాను, సరేనా!'

''సరే, యింక నేననేదేమిటి; నీకు తెలుసుకాదూ! యీపదిహేను రోజులూ యెట్లావుంటుందోనాకు. కాని నాకు భయంగావుంది. సంగతులుచూస్తే, మనప్రేమకి యేదోవొక ఆటంకం యెప్పుడూ వొచ్చేట్టేవుంది. యీనాన్ కోఆపరేషన్ యిప్పుడేరావాలి; అందులో యె

న్నదూ లేనిది, ఆడవారిమీదకూడా భారమిప్పుడే పడాలి? సరే తక్కినవన్నీని? నిజంగావొస్తావుకాదూ! యింకయేమీ అభ్యంతరం చెప్పకుండా! యెన్నాళ్లబట్టి యిట్లాదూరంగవుంచుతున్నావు. కథలో రాజకన్యకవ్రతమని వంకపెట్టి పోలిశెట్టిని దూరానవుంచినట్లు. అక్కడయితే ప్రేమలేదు, యిక్కడో........"

"యిక్కడా, యిక్కడఅంతా నీదే! యీహృదయమంతా నీదే! సులేమాన్, నామీద యింకా నీకు సందేహమా, నీసంగతి అట్లా వుంచు, నీదగ్గిరికిరాక నాకింకేముంది?"

... ... ... ...

నారాయణప్పగారు జైలులోంచి విడుదలై యింటికొచ్చారు. చాలజబ్బుగావున్నారు. డాక్టర్లిదివరకే క్షయరోగపు చిహ్నాలన్నారు. యిప్పుడు బాగాపరీక్షచేసి, అది క్షయరోగమేననీ, జైలులోపట్టుకుందనీ, కుదరడంచాలా కష్టమనీ,మదనపల్లి మొదలగు స్థలములలో వుంచితే రోగి చచ్చిపోడుగాని, బతికున్నాన్నాళ్ళూ మంచంమీదనించి లేవడనీ చెప్పారు.

... ... ... ...

మూడురోజులయింది. సాయింత్రం అయిపోయి మెల్లిగా చీకటవుతోంది. సులేమాను తన బంగాళాలో గదిలో బల్లముందు కూచుని అవసరమయిన కాగితాలు చూస్తున్నాడు. చేతిలో సిగరెట్టున్నది బల్లమీద పెద్ద టేబిలులైటు వెలుగుతోంది. సుశీలవొచ్చి గుమ్మందగ్గిర నుంచుంది. సులేమాను చివాలునలేచి పరిగెత్తుకు గుమ్మందగ్గిరకి వెళ్లాడు.

"సుశీలా! వొచ్చావా, చివరికి?..."

"నువ్వు నన్ను ముట్టుకోకుండా దూరంగా కూచుంటేనేగాని నేను లోపలికిరాను."

"యేమిటి...?"

# సు శీ ల

„చెప్పుతాను ముందు అట్లాకూచో,, సుశీల కంఠం కన్నీళ్లలో వొణుకుతోంది. ఇముప్పుకోలేని ఆవేశాలు ఆమెను కదిలించేస్తున్నాయి. తెల్లబోయిన మొహంతో కుర్చీలోకూచుని సులేమాను సుశీల వేపు వొంగాడు. సుశీల కూచుంది. యిద్దరి మొహాలమీద వెలుతురు పడుతోంది. సులేమాను చేతులోంచి సిగరెట్టు జారి కింద పడ్డది. వొణుకుతున్న వేళ్లతో యింకొకటి వెలిగించుకున్నాడు. సుశీల బల్లమీద చేతులువేసి తలవాంచి యేడుస్తోంది. సులేమాను చూడలేకపోయినాడు. లేచివొచ్చి ఆమెతలమీద చెయ్యివేసి సుశీలా......,, అన్నాడు సుశీల లేచి.

„అట్లాకూచో యాడవకు చెపుతా........నేనింక యిక్కడికి రాను. నీకు తెలిసిందికదూ? నారాయణప్పగారిస్థితి! ఆయన్నెవరు చూస్తారు? నేనుకాకపోతే యింక దికెవ్వరు?,, సులేమాను ఆలోచించాడు.

„అతనికి తమ్ముళ్లెవరో వుండాలికాదూ?,,

„వుంటేమాత్రం? వాళ్లు నేను చూసినట్లు చూస్తారా? యిన్నాళ్లూ వాళ్లసంబంధం లేకుండా, అవసరం వొచ్చేటప్పటికి, వాళ్లమీద పడెయ్యనా? యెట్లావుంటుంది ఆలోచించుకో. యెవళ్లన్నా ఆయన్ని జాగర్త తీసుకున్నా, ఆయన్ని వొదిలి నేను సంతోషంగావుండనా? నాకొస్తే ఆయన చేసేవారుకాదూ; నేనంత హృదయం లేనిదాన్నయితే నీకు నన్నుచూస్తే గౌరవమేముంటుంది? సికేయిట్లాంటి జబ్బు చేస్తే, వొదిలేసే.

„సరేలే! అనుకున్నట్లే అయింది. అతను నిన్ను తనకికట్టేసుకో డానికి యీ జబ్బు తెప్పించుకొన్నట్లుంది. పోనీ నేనే, వొస్తోవుంటాలే. వీలున్నప్పుడే వస్తోవుంటు. యేం చెయ్యను,

„ఆలోచించి అన్నిసంగతులూ చెపుతాను. నాకీ దెబ్బతో మ

త్రిపోయినట్లుంది. యిటు నీప్రేమా, అటుకర్తవ్యం, నాప్రాణాలు చీలుస్తున్నాయి."

... ... ... ... ... ... ...

సుశీలమళ్ళీ సులేమానుకుకనపడలేదు. వారంరోజుల్లో నారాయణప్పగారిని తీసుకొని మదనపల్లి వెళ్ళిపోయింది. సులేమాను రెండునెల్లుచూశాడు. జాబులేదు. చివరికి తనేవెళ్ళాడు, పొద్దున్నతొమ్మిదింటికి వాళ్ళున్నవాడ్డదగ్గిరికి చేరుకున్నాడు. ఒక చెట్టుకింద వున్న మంచంమీదనారాయణప్పగారు నిద్రపోతున్నారు. మంచం పక్కన గుడ్డకుర్చీలో సుశీల చేదువుకుంటో కూచునివుంది. పక్కన బల్లమీద మందుబుడ్లూ అవీవున్నాయి. ఆమెను చూసేటప్పటికి అతనికికాళ్ళు వొణికాయి. కళ్ళవెంబడి నీళ్ళొచ్చాయి. ప్రేమంతా వొక్కసారి తిరగపెట్టింది. అట్లానే అక్కడనించుని పోయినాడు. నారాయణప్పగారు. కొంచెంగాకదిలారు. పుస్తకమక్కడపెట్టి, లేచిదగ్గిరికివెళ్ళి దిండ్లు సరిగాపెట్టింది. రోగంతో బాధపడుతున్న చంటిపిల్లని అత్యంత ప్రేమగలతల్లికూడా అంతశ్రద్ధతో చూసివుండదు. ఆమెకళ్లల్లోంచి, ప్రేమా, దయా, వొలికిపోతున్నాయి. సులేమానుకి సిగ్గువేసింది. వెనకాలకి తిరిగిపోవాలనిపించింది. సంపూర్ణమైన నిరాశకలిగింది. యీప్రయాస అంతావ్యర్థమని తెలిసింది. సుశీలతో వొక్కమాటమాట్లాడకుండా వెళ్ళడమెట్లా. దగ్గిరికినడిచాడు. ఆమెకళ్ళెత్తిచూసి,మెల్లిగా చెప్పుడుకాకుండా వొచ్చింది. రహస్యంగా, "దూరంగా, రా. రాత్రింతా నిద్రలేదు. యిప్పుడే కళ్లుమూశారు." అంది దూరంగా వెళ్ళినతరువాత.

"యెందుకొచ్చావు? అనిఅడిగింది.

"యెందుకు! యెక్కడ నిలుస్తుంది నాప్రాణం?"

సుశీల కళ్ళవెంబడి నీళ్ళుకారాయి.

,,పాపం, ప్రతినిమిషం నీసంగతే తలుచుకుంటాను, నిన్నెంత కష్టపెడుతున్నాను? నేను లేకుండా నువ్వెట్లావుంటావో నాకు తెలుసు. నిన్ను..........."

,,నాతో చెప్పకుండా వచ్చేశావుకదూ?,,

,,యేంలాభం? మళ్ళీనిన్నుచూస్తేనామనోబలమంతా మాయమవుతుందనిభయమేశింది. చెయ్యకూడదనుకున్నది, యేదో ఒకటి చేసేస్తాను. అందుకని.................,,

పోనీలే,..........,,ఆలోచించి చెపుతానన్నావు......

,,సులేం? నన్నుమరిచిపోలేవూ! పెళ్ళిచేసుకో. నామాటవిను ఇట్లాయెన్నాళ్ళుంటావు?

,,ఇదా నువ్వుచెప్పేది? యెట్లామరిచిపోను? యెక్కడున్నా నీరూపమే కనపడుతుంది. నీకంఠమే వినపడుతుంది, నీపనులే జ్ఞాపకమొస్తాయి.,

,,యేంచెయ్యను? అట్లానూను వదిలిపెట్టి రమ్మనడానికి నీకునోరొస్తుందా?,,

,,వొద్దు. నేనునాపని మానేశియిక్కడేవుంటాను. వుణ్ణియ్యి. ,,కాని యిదివరకురకంగా వుండను, సులేం అంతాఆలోచించా. వుండను.,,

,,యేం? నామీదప్రేమలేదూ,.?

,,వుంది చాలావుంది. కాని ఆయనమీద అపరితమైనప్రేమ వచ్చింది. యేదోజాలికాదు. నిజంగాప్రేమ. అట్లాచూస్తావేం? ఆశ్చర్యంగావుందా? ఆబొమికల కుప్పమీదప్రేమ యేమిటనిపిస్తోందా నీకు? అవును. అట్లాంటిప్రేమకాదు. నీమీదిప్రేమరకంకాదు, ఆపాదాల దుమ్మునెత్తినవేసు కోడానికి తగననే భక్తితోకూడిన ప్రేమ. నాదేశంకోసం, నాప్రజలకోసం అట్లాఅయినారు. తన ఆరోగ్యాన్నర్పించారు. నువ్వనుకోవడం ఆత్యాగమంతా నిరుపయోగమని! పిచ్చే

అనుకో. అయినా, వ్యర్థమయినదానికి, యేమాత్రమూ, జయము ఆశలేని దానికోసం, అంత త్యాగం చేశాను, తెలిసి వున్నది డాక్టర్లం టున్నా, ,,చేతులారా. తెచ్చుకున్నారు. ఆ మహోపకారంలో నా ఆత్మ ఆయనను యింకా యీనాటికీ, యీ మనసు. శక్తి, అన్నీ ఆయనవే! వాటిల్లో యింకొకళ్ళకి భాగం యివ్వడానికి వీల్లేదు. నీకు కూడా. ప్రేమ సంపూర్ణంగా కూడా దక్కని తనమీద ఆనించుకోడానికి వసించాము,,

,,నాసంగతేమిటి; సుశీలా! యింక......,,

,,నన్ను క్షమించు. చెయ్యనన్ని క్షమించు. నా కెంత పిచ్చిగా వుందో నీకు తెలియదు. హృదయాన్ని లాగుకొని, నిన్నింత యేడి పించడం. నన్ను ...చాలా చెడుతోందో? యేం చెయ్యను! అట్లు కాకం డా, ఒకే ఇల్లైనా, సేవ చెయ్యగలిగితే, నీ దుఃఖం పోగొట్టగలిగితే..

,,సుశీలా. యిదంతా నీవు తెచ్చిపెట్టుకుంటున్నావు. ఆయన యేకో మహాత్యాగం చేశారని, గొప్ప అపాయం పొందన్నారని, అంతే ........,,

నువ్వు మారావు నీ కర్తవ్యము గాదు. "మనస్సేవకి యీ చేతులు నిర్మలంగా వుంచకపోతినే అని నా కెంత బాధగా వుందో యేం చెప్పను?

యిక, ఆశ పడను. పత్రికాలు వ్రాసి, దుర్మార్గుడికి ఇచ్చి, యేం ప్రయోజనం లేదు. నీళ్ళు, చల్లమనడానికి నోరు రాదు. కాని యేం చెయ్యను?

,,సుశీలా .''

,,నన్ను నీకు ... చేస్తా. నా విశ్వాసాన్ని చెప్పటానికి మాటలు. లేవు. అన్నావే, నిజంగా నిన్ను హృదయ పూర్వకంగా ప్రేమించా. యెంతో ఆనందమనుభవించా, అయితే''

,,ఆయన వొకవేళ పోతే........''

## సుశీల

"అనకు. ఆమాట అనకు. అది తలవనుకూడా తలవను. నాకు చాలా కష్టంగా వుంటుంది. ఆయన లేకపోతే, నేనుంటానా?

... ... ... ... ...

దూరంగా సులేమాను కొండ దిగి వెళుతున్నాడు. సుశీల మంచందగ్గిర కుర్చీలో చప్పుడు కాకుండా యేడుస్తోంది. వెనకాల ఆమె వీపుమీద నారాయణప్పగారు చెయ్యేశారు.

"సుశీలా, చూస్తునేవున్నా, యెట్లావుంటావు? వెళ్ళు. నీకానందం అక్కర్లేదూ!"

"ఆసంగతి మాట్లాడకండి. అదంతా అయిపోయింది."

"నిజంగానే, నీకు దిగులు లేదూ?"

"వుంది. అతను నాకోసం పడే బాధకోసం దిగులేస్తోంది. కాని యిదంతా నేనేగా చేసింది! ఆయన్ని అట్లా నాకోసం బాధ పడేట్టు చేసుకుంది?

"నీకోసమో?"

"నాకోసము నాకేమీ దిగులు లేదు. నేనే పవిత్రురాలయి, మీ సేవ చెయ్యడానికి తగివుంటే, యెంత బాగుండేది, అనే దిగులు తప్ప యింకేమి లేదు. మీదగ్గిరుండడం మీసేవ చెయ్యడం, నాకు స్వర్గతుల్యంగా వుంది. యెవరికి, లభిస్తుంది, యిట్లాంటి అదృష్టం? నావంటిదాన్ని మీసేవకి అంగీకరించినందుకు నాకు యెంతో......

"నిజం"

"నిజం. నేను జరిగిందానికి పశ్చాత్తాపంతో యేడ్చాను. అంతే"

... ... ... ... ...